# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
సోమవారం | 10 | జూలై | 2023 | పేజీలు : 8



## తెలంగాణ బోనాల శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ..



**ఖమ్మం, జూలై 9(మనం బ్యూరో) :** మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ పురస్కరించుకుని ప్రజలంతా ఆయురారోగ్యలతో ఆనందంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ఆడపచులందరికీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారని పేర్కొన్నారు. 2014 నుండి బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ, బోనాలను ఘనంగా నిర్వహించుకోవాలి అనే ఉద్దేశం తోనే దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మన సంప్రదాయాలకు కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారన్నారు.

## పాలేరులో వెనుకబాటు పోవాలంటే
# బిఎస్‌పి రావాలి

- పాలేరులో తమను గెలిపిస్తే ఉచితంగా విద్య, వైద్యం
- 2 వేలు ఓటర్లు దాటిన పంచాయతీలో నూతనంగా పిహెచ్‌సిలు
- ఉన్న పిహెచ్‌సిలో ఆధునాతన సౌకర్యాలు కల్పిస్తాం
- బిఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు



తిరుమలాయపాలెం, జూలై 9(మనం న్యూస్) : 75 ఏళ్లగా వెనుకబాటుకు గురైన పాలేరు అభివృద్ధి చెందాలంటే బిఎస్‌పి గెలవాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించారు. తాము గెలిపిస్తే పూర్తిగా ఉచితంగా విద్య, వైద్యం అందిస్తామని బిఎస్‌పి పాలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు.

ఇంటర్వ్యూ పూర్తి వివరాలు 2లో...



# సర్వేల ఆధారంగానే టికెట్లు

**రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే - ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం**
**మీడియా సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి**

**ఖమ్మం, జూలై 9(మనం బ్యూరో) :** ఏఐసిసి నిర్వహించే సర్వేల ఆధారంగానే రాబోయే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు ఉంటుందని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి పేర్కొన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఖమ్మంలో జరిగిన రాహుల్‌గాంధీ సభతో అటు బిఆర్‌ఎస్‌లో, ఇటు బిజెపిలో వణుకు ప్రారంభమైందన్నారు. గల్లీలో తిట్టుకున్నా వారు ఢిల్లీలో కలిసే ఉంటారని విమర్శించారు. అందులో భాగంగానే కేసీఆర్‌కు అనుకూలంగా ఉండే కిషన్‌రెడ్డి అధ్యక్షుడిగా బిజెపి నియమించిందన్నారు. అనేక హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నెరవేర్చడంలో విఫలమయ్యాయని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని అన్నారు. జిల్లాలో కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్ అనేది లేదని, ఉన్నది ఒక్కటే కాంగ్రెస్ అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. జిల్లాలో పదికి పది స్థానాలు గెలుచుకుంటామన్నారు. ఎవరికి టికెట్లు ఇచ్చినా పార్టీ ఐక్యంగా పని చేసి అభ్యర్థులను గెలిపించుకుంటుందన్నారు. తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు పాలేరు నుండి పర్ణశాల వరకు టూరిజాన్ని అభివృద్ధి చేశానన్నారు. విలేకర్ల సమావేశంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, రాష్ట్ర నాయకురాలు మాధవిరెడ్డి, జిల్లా నాయకులు రామ్మూర్తి నాయక్, మట్టా దయానంద్, కార్పొరేటర్ బేగం, నాయకులు ముస్తాఫా, ఎడవెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ నాయకులను బొక్కలో పెడతాం...!

- తప్పుడు కేసులను బనాయించిన వారిపై చర్యలు తప్పవు
- రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- విర్రవిగుతున్న ప్రతిఒక్కరికి బుద్ధి చెబుతాం
- సొల్లు చెప్పడంలో కేసీఆర్ దిట్ట
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- భాగ్యనగర్ తండాలో బీఆర్‌ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్ లో చేరికలు



**కారేపల్లి, జూలై 9(మనం న్యూస్) :** అధికార మదంతో తప్పుడు కేసులను బనాయించి తమ నాయకులను, కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురిచేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులను బొక్కలో పెట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని.... రానున్నది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా బీఆర్‌ఎస్ కు చెందిన సుమారు 500 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తప్పుడు కేసులన్నింటిని మాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. డబుల్ బెడ్ రూమ్, పోడు భూములు, లక్ష రూపాయాల రుణమాఫీ మొదలగు మయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈసారి కూడా రావాలని చూస్తున్నాడని కానీ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్‌ఎస్ కు అధికారం కట్టబెట్టే ఆలోచనలో లేదని పేర్కొన్నారు. తెలంగాణ యావత్తు కాంగ్రెస్ వైపే చూస్తుందని పేర్కొన్నారు. సొల్లు మాటలు చెప్పే కేసీఆర్ ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని అధికారం ఉందని విర్రవిగుతున్న ప్రతి ఒక్కరికి బుద్ధి చెబుతామన్నారు. 14లక్షల ఎకరాలకు పట్టాలు పొందేందుకు బీద పోడు రైతులు అర్హులుగా ఉంటే కేవలం నాలుగు లక్షల ఎకరాలు అదికూడా పింక్ కలర్ చొక్కా తొడుక్కున్న వారికి మాత్రమే కేసీఆర్ పట్టాలు కట్టబెట్టాడని విమర్శించారు. రాబోవు కురుక్షేత్ర యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఖచ్చితంగా ప్రతి బీద పోడు రైతుకు పట్టాలు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తామని తెలిపారు. కేసీఆర్ దీక్ష వల్ల సోనియమ్మ తెలంగాణ ఇవ్వలేదని, 60 ఏళ్లగా యోధనయోధులు 2లో..

# పాలేరులో వెనుకబాటు పోవాలంటే బిఎస్పి రావాలి

**– తమను గెలిపిస్తే ఉచితంగా విద్య, వైద్యం**
**– 2 వేలు ఓటర్లు దాటిన పంచాయతీలో నూతనంగా పిహెచ్‌సిలు**
**– ఉన్న పిహెచ్‌సిలో ఆధునాతన సౌకర్యాలు కల్పిస్తాం**
**– బిఎస్పి నియోజకవర్గ కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు**

**తిరుమలాయపాలెం, జూలై 9(మనం న్యూస్) :** 75 ఏళ్లుగా వెనుకబాటుకు గురైన పాలేరు అభివృద్ధి చెందాలంటే బిఎస్పి గెలవాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించారు. తాము గెలిపిస్తే పూర్తిగా ఉచితంగా విద్య, వైద్యం అందిస్తామని బిఎస్పి పాలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రతి 2 వేలు జనాభా దాటిన పంచాయతీలో నూతనంగా పిహెచ్‌సిలు నిర్మిస్తాం. ఇప్పటికే ఉన్న పిహెచ్‌సిలకు ఆధునాతనమైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పాలేరులో పార్టీ నిర్మాణం, విజయావకాశాలు, అభివృద్ధి అజెండా, గెలిపిస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై మనం పత్రికకు అల్లిక వెంకటేశ్వరరావు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.



**పాలేరులో పార్టీ పరిస్థితి ఎలా ఉంది..?**

పాలేరులో నిర్మాణం బాగానే ఉంది. బూత్ స్థాయిలో బలమైన బహుజన వాదం కలిగిన నాయకత్వాన్ని తయారు చేస్తున్నాము. బూత్ కమిటీలు వేస్తున్నాము. బిసి, ఎస్‌సి,ఎస్‌టిల ఆలోచన విధానంలో మార్పు వచ్చింది. ఈ మార్పు మేము బలపడడానికి చాలా ఉపయోగపడుతోంది.

**సంస్థాగతమైన నిర్మాణం లేకపోవడం పార్టీ విజయావకాశాలను దెబ్బతీయదా..?**

సంస్థాగతమైన నిర్మాణం ఫర్వాలేదు. బూత్ కమిటీల నిర్మాణం బాగుంది. బహుజన భావజాలం ఉన్న వారిని బూత్ కమిటీలలో నియమిస్తున్నాము. కాబట్టి వారు కసితో పని చేసి పార్టీని గెలిపిస్తారు. వీటన్నింటితో బలమైన బిసి వాదం పెరుగుతూ ఉంది. ఇంకా ఎన్నాళ్లు ఈ పాలేరును ఆధిపత్య కులాలే పరిపాలిస్తాయి. ఒక బిసిని ఎందుకు గెలిపించకూడదు. ఏ పార్టీ కూడా 60 శాతం ఓటు బ్యాంక్ కలిగిన బిసిలకు టికెట్ ఎందుకు ఇవ్వలేదని యువత ప్రశ్నిస్తోంది. ఆలోచిస్తోంది. డాక్టర్ ఆర్ఎస్‌పిని ముఖ్యమంత్రి ప్రకటించడం ద్వారా దళిత సమాజం మొత్తంగా పార్టీలకతీతంగా మన బిడ్డను గెలిపిద్దామని ఆలోచిస్తున్నారు. కాబట్టి అన్ని పార్టీల కంటే మాకే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి.

**ఏయే అంశాలు, అజెండాలతో ప్రజల్లోకి వెళ్లనున్నారు..?**

75 సంవత్సరాల నుండి పాలేరు ప్రజలు విద్యా, వైద్యం, ఉపాధి లేక వెనుకబడి ఉన్నారు. ఈ పరిస్థితులు మారాలంటే బిఎస్‌పి రావాలి. పాలేరు నియోజకవర్గంలో 75 ఎస్‌సి కమ్యూనిటి హాల్స్ మంజూరైనా ఒక్కటి కూడా పూర్తి చేయలేదు. పాలేరులో సాగు నీరు కాల్వలు పాతవే తప్ప కొత్తవి తవ్వలేదు. అవి కూడా పూర్తిగా చెత్త, బండ రాళ్లతో పూడిపోయి ఉన్నాయి. వీటి నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నాము. ఇప్పటి వరకు పాలేరులో డబల్ బెడ్ రూమ్ ఇళ్లు నామమాత్రం పూర్తి చేశారు. అది కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎంఎల్‌సి అనుచరులు లక్ష రూపాయల నుండి ఐదు లక్షల రూపాయలకు ఇళ్లు అమ్ముకున్నారు. అనర్హులకు ఇండ్లు కేటాయించారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాయలేనన్ని సమస్యలు పాలేరులో ఉన్నాయి. వాటిని వివరిస్తూ బిఎస్‌పిని, బిసి బిడ్డను గెలిపించాలని కోరుతున్నాము.

**పాలేరులో గెలిపిస్తే మీరు చేసే ముఖ్యమైన పనులేంటి..?**

పాలేరులో బిఎస్‌పిని గెలిపిస్తే అర్హులందరికీ ఇండ్లు నిర్మిస్తాము. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో కల్పిస్తాము. పూర్తి కాని పంట కాల్వలను పూర్తి చేసి అన్ని గ్రామాలకు సాగు నీరు అందిస్తాము. ప్రతి గ్రామానికి ఎస్‌సి కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తాము. ప్రతి మండల మరియు మూడు వేల ఓటర్లు ఉన్న ప్రతి గ్రామానికి బిసి ఫంక్షన్ హాల్ నిర్మిస్తాము. రైతులకు గిట్టుబాటు ధర, అందుబాటులో అగ్రికల్చర్ మార్కెట్స్‌ను నిర్మిస్తాము. ప్రభుత్వ స్కూళ్లను పటిష్ట పరుస్తాము. జూనియర్, డిగ్రీ కాలేజీలను ప్రతి మండలంలో నిర్మిస్తాము. సాగు నీటి సౌకర్యానికి ప్రతి గ్రామానికి చెక్‌డ్యామ్ నిర్మిస్తాము.

**పాలేరు జనాభాలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి జనాభా ఉంది. వారి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా..?**

పాలేరులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి జనాభా 93 శాతం ఉంది. వీరు 75 సంవత్సరాల నుండి పూర్తి నిరాదారణకు గురయ్యారు. కులాల వారీగా జనాభా సేకరణ జరిపి ప్రతి గ్రామంలో వారితో సమావేశమై వారి తక్షణ అవసరాలు, దీర్ఘకాలికమైన ప్రణాళికతో వారు సూచించిన పనులను పూర్తి చేసి పూర్తి స్థాయి విద్యా, వైద్యం, ఉపాధి, ఇంటికి ఎకరం భూమి అందిస్తాము. కౌలు రైతులను గుర్తించి వారికి పూర్తి అండగా ఉంటాము. ఎస్‌సి, ఎస్‌టి, బిసి ఆక్యుపై అయిన భూములను విడిపిస్తాం. వారికే స్వాధీనం చేయిస్తాము.

**పాలేరులో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి తీసుకునే చర్యలేంటి..?**

పాలేరులో పూర్తి స్థాయిలో అందరికీ విద్య అందేటట్లు ఏర్పాటు చేస్తాము. దాతలను గుర్తించి పేద విద్యార్థులకు ఆర్థికపరమైన సహాయాన్ని కూడా అందించి ప్రతి ఒక్కరూ చదువుకునేటట్లు సహకరిస్తాము. ప్రోత్సహిస్తాము. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత విద్యను , వైద్యాన్ని అందిస్తాము. ప్రతి పిహెచ్‌సి పూర్తి స్థాయి పర్యవేక్షణ చేస్తాము. ఆధునిక వైద్య సౌకర్యాలు, పరికరాలు కల్పిస్తాము. ప్రతి పిహెచ్‌సిలో బెడ్స్ పెంచుతాము. ప్రతి 2 వేల ఓటర్లు దాటిన ప్రతి పంచాయతీలో కొత్త పిహెచ్‌సిలు నిర్మిస్తాం. పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తాము.

# ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే..

**– 12 శాతానికి పెంచుతామని చెప్పి బీఆర్ఎస్ గాలి కొదిలేసింది**
**– తమాషా రాజకీయాలు మానకపోతే బీఆర్ఎస్ భరతం పడతాం**
**– అక్రమ కేసులు బనాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు**
**– మూడు రంగుల కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడమే మా లక్ష్యం**
**– కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**– బీఆర్ఎస్ కు చెందిన వెయ్యిమందికి పైగా యువకులు, 500 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక**




**ఖమ్మం, జూలై 9(మనం న్యూస్) :** ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఆ రిజర్వేషన్లను 12 శాతానికి పెంచుతామని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. నగరంలోని తుమ్మలగడ్డ ప్రాంతంలో నిర్వహించిన మేము సైతం కార్యక్రమంలో పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ నవాజ్ ఆధ్వర్యంలో 39, 40, 42వ డివిజన్లకు చెందిన సుమారు వెయ్యిమందికి పైగా యువకులు, 500 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. తొలుత పొంగులేటి క్యాంపు కార్యాలయం నుంచి తుమ్మలగడ్డ వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పొంగులేటి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ తమాషా రాజకీయాలు మానుకోకపోతే భరతం పడతామని ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై అక్రమ కేసులను బనాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే వారిని కాపాడుకునేందుకు తమంతా రోడ్డెక్కేందుకు సిద్ధమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు రంగుల కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు. ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో తెలుసుకునే రోజులు అతి దగ్గర్లోనే ఉన్నాయని రావణాపాలనకు స్వస్తి పలకడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మిక్కిలినేని నరేందర్, ముస్తాఫా, అలె సాయి కిరణ్, మహ్మద్ చంటి, ఎస్.కె. అజీం, ఎస్.కె. జావిద్, ఎం. అఫ్సర్ బేగ్, ఎండీ. ఇమ్రాన్, ఎస్.డి. జావిద్, మియాభాయ్, ఇమామ్ భాయ్, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులను బొక్కలో పెడతాం...!

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పోరాటాన్ని, 1400 మంది అమరుల బలిదానాలను చూసి చలించిపోయి తెలంగాణను ఇచ్చిందన్నారు. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చి సోనియమ్మకు గిఫ్ట్ ఇస్తామని ఇందుకు తెలంగాణ ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయభాయి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాశ్, ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీను, ఎస్.కె. సైదులు, సర్పంచ్ లు అజ్మీరా నరేష్, అదెర్ల స్రవంతి, ఆలోతు ఈశ్వరి నందరాజ్, హీరాలాల్, ధోని, ఎమ్లా నాయక్, కాపా సుధాకర్, షేర్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా లఘుచిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన పొంగులేటి



**ఖమ్మం, జూలై 9(మనం న్యూస్):** కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు సినీరంగం పై మక్కువతో పలు లఘు చిత్రాలను నిర్మిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల విడుదలైన దసరా సినిమాకు స్ఫూఫ్ గా లఘుచిత్రాన్ని చిత్రీకరించారు. ఈనెల 10న హర్షనేతాజి యూట్యూబ్ ఛానల్ లో విడుదలకానున్న ఈ చిత్ర పోస్టర్ ను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజంలో జరుగుతున్న అన్యాయలను ఉన్నది ఉన్నట్టుగా ప్రతి ఒక్కరికి తెలియజేసేలా వారు ఏర్పాటు చేసుకున్న యూట్యూబ్ ఛానల్ ఓ వేదికగా ఉండాలని సూచించారు. రాబోవు రోజుల్లో సినీరంగంలో ఓ ఉన్నత శిఖరానికి ఎదగాలని ఈ సందర్భంగా పొంగులేటి తన ఆశీస్సులను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నక్క మహేష్, నిర్మాతలు బండ్ల పుల్లయ్య, లక్ష్మి, హీరో హర్ష నేతాజి, కెమెరామెన్లు శ్యామ్, నరేష్, నటీనటులు హారిక, హాసిని, క్రి వెంకటేష్, ప్రశాంత్, చింటూ, అఖిల్, ఊటుకూరి రంజిత్ కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల గూడెంలో వైఎస్ జయంతి వేడుకలు



**కూసుమంచి,జూలై 9 (మనం న్యూస్) :** మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు శనివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలు పెద్దలు యూత్ మెంబర్స్ అందరూ వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకాలు మరియు వారు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి, అభివృద్ధి గురించి అందరూ మరొక్కసారి గుర్తు చేసుకున్నారు .ఇలాంటి మహానాయకుడు దూరమైనందుకు ఎంతో బాధపడుతున్నారు. జోహార్ వైయస్సార్ ,జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,గ్రామ ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు.

## 30వ డివిజన్‌లో బోనాల పండుగ



**ఖమ్మం, జూలై 9(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని 30 వ డివిజన్ పెద్దమ్మ తల్లి దేవాలయం నందు బోనాల పండుగ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,బి.ఆర్.ఎస్ పార్టీ నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శ్రీ విద్య, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

### కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు



**నేలకొండపల్లి, జూలై 9(మనం న్యూస్) :** గౌడకుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెయ్యాలని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వం డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట జుజుటు ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాను జయప్రదం కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా ధర్నా జయప్రదం కోరుతూ మండలంలోని రాజేశ్వరపురం, మోటాపురం, చెన్నారం, బోదులబండ, నేలకొండపల్లి, అనాసాగరం, సదాశివపురం, భైరవునిపల్లి, చెరువుమాదారం తదితర గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల, ఇచ్చిన హామీల అమలుపట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గీత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సభ్యులందరికీ, మోటార్ బైకులు, సేఫ్టీ మోకులు, కుల వృత్తిదారులకు ప్రభుత్వం ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, సొసైటీలకు భూమి, కల్లుకు మార్కెట్, నీరా, తాటి ,ఈత, ఉత్పత్తుల పరిశ్రమలకు ఐదువేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని, మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు చేయాలని, హరితహారంలో ప్రతి సొసైటీకి హైబ్రిడ్ తాటి, ఈత, ఖర్జూర, గిరక, పొట్టి చెట్లను ప్రభుత్వం పంపిణీ చేసి వాటి సంరక్షణ బాధ్యత కల్లుగీత సొసైటీలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, గాలి అంజయ్య, స్థానిక సొసైటీ అధ్యక్షులు మల్లారపు నరసింహారావు, సంఘం సీనియర్ నాయకులు ఎడవెల్లి వీరస్వామి, మల్లారపు శ్రీను, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నెల నెలా వైద్యశిబిరం విజయవంతం

### 205 మంది రోగులకు వైద్య సేవలు



**నేలకొండపల్లి, జూలై 9(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవాకమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సిపిఎం కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ఆదివారం నిర్వహించిన నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ గుడిపూడి రాజేష్ చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్యులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. 94 మంది షుగర్ వ్యాధి రోగులకు, 38 మంది చెవి ముక్కు గొంతు వ్యాధిగ్రస్తులకు, 47 మందికి శరత్ మాక్సి విజన్ హాస్పిటల్ వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 26 మందికి సాధారణ వైద్య సేవలు అందించారు. మొత్తం 205 మందికి వైద్య సేవలు అందించడం జరిగింది. షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు వసుంధర ఒకేషనల్ ప్రిన్సిపాల్ ఈగ అనిల్ కుమార్, వైద్యుల సహాయక సంఘం వారు రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు చేసి సహకరించారు. ఈ కార్యక్రమంలో నూతక్కి గంగాధరరావుగారి సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, కె.వి రామిరెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, గ్రామీణ వైద్యులు నాగేశ్వరరావు, పుష్పలత, ఏలూరి కోదండ రామారావు, మంకెనపల్లి నరసింహారావు, దండా సూర్యనారాయణ, ,సతీష్, అపర్ణ, వల్లంచెట్ల బాస్కరరావు, దండా సైదారావు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థకు ఎదురు నిలిచిన మాలలు

### ప్రముఖ సామాజిక విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మయ్య :
### ఘనంగా యూనిటీ ఆఫ్ మాల ద్వితీయ వార్షికోత్సవం



**తిరుమలాయపాలెం, జూలై 9 (మనం న్యూస్) :** సమాజంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ఎదురు నిలబడిన ఘనత మాల కులస్తులదని ప్రముఖ సామాజిక విశ్లేషకులు , బుద్ధవనం ప్రాజెక్టు డైరెక్టర్ మల్లేపల్లి లక్ష్మయ్య పేర్కొన్నారు. నగరంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో యూనిటీ ఆఫ్ మాల ద్వితీయ వార్షికోత్సవం సభ ఘనంగా నిర్వహించారు . తొలుత సంఘం జెండాను డాక్టర్ జగదీష్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వచ్చిన వక్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు . కార్పొరేటర్ బి.జి క్లైమెంట్ ప్రారంభ ఉపన్యాసం చేశారు . అనంతరం యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో లక్ష్మయ్య మాట్లాడుతూ... మాల జాతి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు . మాల జాతే ఒక సమాజమని , అన్ని రకాల వృత్తుల సమూహం అని తెలిపారు . గ్రామ రక్షణకు పాల్పడ్డారని తెలిపారు . మాలల్లో సైనిక వారసత్వం సైతం దాగి ఉందన్నారు . బేతాళుడు , కండమనీయులు మన చరిత్రకు వారసత్వంగా నిలిచారని తెలిపారు . బ్రాహ్మణ సమాజం కుల వ్యవస్థకు , అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడింది మాలలేని గుర్తు చేశారు . సమాజ అభివృద్ధిలో మాలల కృషి ఎంతో ఉందని తెలిపారు . మనకు కావలసిన హక్కులు , విద్య , ఉద్యోగం , వైద్యం ఎవరి బిక్ష కాదని ప్రభుత్వం నుంచి తీసుకోవలసిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు . వ్యవసాయ రంగంలో మార్పులకు మాల సమాజం ఓ నాంది పలికిందని , వ్యవసాయ పనులకు మాల కులస్తులు ఆధారమని తెలిపారు . వైద్యరంగంలో బైండ్లు , కంబాల జాతులు ఆనాడు వైద్య వృత్తిని కొనసాగించారని , ప్రస్తుతం మాలల్లో సైతం ఎందరో వైద్యులుగా ఎదిగి పేదలకు సాయం చేస్తున్నారని తెలిపారు . పారిశ్రామిక అభివృద్ధిలోనూ మాలలు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు . రైల్వేలు , గనులలో పనిచేసే వాటి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు . మాలలు సామాజిక రాజకీయ శక్తిగా ఎదగాల్సిన అవసరం ఎంత ఉందన్నారు . ఖమ్మంలో రాజకీయ సామాజిక చైతన్యం ఉంటుందని సామాజిక వర్గ సభల్లోకి రాజకీయ ప్రమేయం ఉంటుందని భావించే వాడినని కానీ ఎక్కడ ఆ ప్రభావం ఈ సభలో కనబడలేదు అని అన్నారు . బ్రాహ్మణులు , అగ్రవర్ణ కులాలు అంటరాని వాళ్లు అని చిత్రీకరించిన వారికి వ్యతిరేకంగా పోరాడింది మాల కులస్తులేనన్నారు . తమ సమస్యతో దేశ ఆర్థిక అభివృద్ధి లో సైతం , పారిశ్రామిక రంగానికి సైతం చేయూత అందిస్తున్నట్లు తెలిపారు . రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కొందరు తప్పు పడుతున్నారని , అగ్రవర్ణ కులాల స్థాయికి దళితులు వచ్చేవరకు రిజర్వేషన్లు వర్తించేలా చేయాలని డిమాండ్ చేశారు . మాలలు ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారానికి మార్గం దొరుకుతుందని , ఒక లక్ష్యం ప్రకారం ముందుకు సాగాలని సూచించారు . ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేయవద్దని , అగ్రవర్ణ కులాల దాడులకు ప్రతిదాడులే సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు . అనంతరం విశిష్ట అతిథులు , ప్రముఖ వైద్యులు సీనియర్ కార్డియాలజిస్ట్ ఎం.ఎఫ్ గోపీనాథ్ , న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ ప్రసంగించారు . ముఖ్యఅతిథి మల్లేపల్లి లక్ష్మయ్యకు నిర్వాహకులు ప్రత్యేక జ్ఞాపిక అందజేసి శాలువా కప్పి ఘన సత్కారం చేశారు . కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కే.స్వర్ణకుమారి , సౌమ్య , సుబ్బారావు , విమల , ఇరిగేషన్ ఎస్ ఈ తలారి జగదీష్ , యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కందుల ఉపేందర్ , గుమ్మడి కనకరాజు , స్టీరింగ్ కమిటీ సభ్యులు చిలక బత్తిని కనకయ్య , గులగట్టు ఎల్లయ్య , సుఖ భోగి కోటేశ్వరరావు , మేడికొండ శౌరి, కార్పొరేటర్లు దాదే అమృత , పల్లా రోజులీన మరియు మహిళా నాయకురాలు ఉప్పలమ్మ ,పాల్గొన్నారు .

# ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు జారీ చేయాలి

## రైతు రుణమాఫీ చేయాలి

## సిపిఎం శిక్షణా తరగతుల్లో బుర్రి ప్రసాద్, బొంతు రాంబాబు

**వైరా, జూలై 09(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో సాగు భూమి కలిగిన రైతులందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు జారీ చేయాలని, రైతు రుణమాఫీ వెంటనే చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సిపిఎం సభ్యులు రాజకీయ శిక్షణ తరగతులు రెండోవ రోజు వర్తమాన రాజకీయాలు పై బొంతు రాంబాబు, మితవాద రాజకీయాలు పై బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం మూలంగా పేదిరికం, నిరుద్యోగం నిత్యావసరాల ధరలు పెరుగుదల ప్రభావం ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్రం లో సాగు భూమి కలిగిన రైతులందరికీ ధరణి పోర్టల్ ద్వారా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి అని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ లక్ష రూపాయలు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో తీవ్ర వర్ష భావ పరిస్థుతులలో రైతులకు అవసరమైన విత్తనాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితం గా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి



రామారావు, మాజీ ఎంపిపి బొంతు సమత ,పట్టణ కమిటీ సభ్యులు హరి వెంకటేశ్వరావు, గుమ్మా నరిసింహరావు,రాచ్చాబంటి బద్రిన్న, పారుపల్లి శ్రీనాధ్ పాపగంటి రాంబాబు సంక్రాంతి పురుషోత్తం మల్లెంపాటి ప్రసాద్,కురగుంట్ల శ్రీనివాసరావు, బెజవాడ వీరభద్రం, తోట కృష్ణవేణి, కంసాని మల్లిక, తాటి కృష్ణ కుమారి, చావా కళావతి మాడపాటి మల్లికార్జున్, మాడపాటి రామారావు, ఓర్స్ సీతారాములు, పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి చిత్తారు మురళి, కిన్నెర మోతి,గోడ్ల లక్ష్మయ్య, అనుమోలు రామారావు, యనమద్ది రామకృష్ణ, పుచ్చకాయల రామయ్య, సామినేని గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన వాహనాలకు వేలం పాట

**మధిర,జూలై9(మనం న్యూస్):** ఈ నెల 11న ఉదయం 11 గంటలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ మధిర కార్యాలయం నందు ఎక్సైజ్ నేరములో పట్టుబడిన వాహనం వేలంపాట ప్రక్రియన నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ యం ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వేలం ప్రక్రియలో ఉంచిన వాహనం అప్సెట్ ప్రైస్ ఈ క్రింది విధంగా తెలపబడినది. టాటా విస్టా కార్ టీఎస్ 04 యుఏ 8038 రూ 75000/-,11వ తేదీ ఈ వేలం పాటలో పాల్గొనదలిచినవారు ఎంఈఐ వారు నిర్ణయించిన ధరకు 50% ఈఎండి (ఎస్టిమేట్ మనీ డిపాజిట్) గా,డీడీ/ పే ఆర్డర్ /చెక్కు ను జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్- ఖమ్మం వారి పేర తీసుకోవలెను. ఇట్టి వేలంపాట ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, మధిర నందు సంప్రదించవలసిందిగాఎక్సైజ్ సీఐ ఎం ప్రసాద్ తెలియజేశారు.

# శాకాంబరిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

**కారేపల్లి రూరల్, జూలై9 (మనం న్యూస్);** మండల పరిధిలోని ఉసిరికాలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారు ఆదివారం శాఖంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసం పురస్కరించుకొని ఆదివారం ఉదయం నుంచే ఆలయ ప్రధాన



అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాఖంబరిగా అలంకరణ చేశారు. భక్తులు తండోపతండాలుగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలచార్యులు, సర్పంచ్ బానోత్ బన్సీలాల్, ఎంపీటీసీ మూడు జ్యోతి, సిబ్బంది మూడ్ మోహన్, గణితి నారాయణ, పర్సా సాయి, సాయి లలిత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరైన కోట రాంబాబు

**మధిర, జూలై 9(మనం న్యూస్ ):** నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పొంగులేటి శీనన్న ఇంచార్జ్ డాక్టర్ కోట రాంబాబు పాల్గొన్నారు. మొదటిగా బోనకల్ మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరబోయిన రాంబాబు కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం మధిర మండలం మాటూరు గ్రామంలో వేల్పుల ప్రభుడాసు మనుమరాలు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మినేని కృష్ణ , గ్రామ శాఖ అధ్యక్షుడు వత్తికొండ రామకృష్ణ , బంధం సైదులు , బంధం తిరుపతిరావు , ఉప సర్పంచ్ కాశీ కోటేశ్వరరావు



,గణపవరపు వెంకటేశ్వర్లు , చేబ్రోలు వెంకటేశ్వర్లు , కపిలవాయి సత్యనారాయణ రాజు ,కొరివి సురేష్ , పుల్లయ్య , జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ బల్లలు ఏర్పాటు

**వైరా, జూలై 09(మనం న్యూస్):** బస్సు కోసం వేచి చూసే ప్రయాణికులకు ఇబ్బందులను గమనించి గతంలో అక్కడ ఉన్నటువంటి సిమెంట్ బల్లలు విరిగిపోవడంతో కొత్తబల్లలను ఏర్పాటు చేయడం జరిగిందని సైన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు



పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ నందు రాయపూడి బలరాం జ్ఞాపకార్థం వారి కుమారులు వెంకటేష్ మరియు నారాయణరావు సహకారంతో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు రాయపూడి వెంకటేష్, నారాయణ రావు, మిట్టపల్లి నాగేశ్వరరావు నాళ్ళ నాగేశ్వరరావు, కొల్ల రాంబాబు, దొడ్డ జగన్మోహన్రావు, అనుములు భాస్కరరావు, ఆత్మకూరి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఫోటోగ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శ్రీధర్ జన్మదిన వేడుకలు

**మధిర,జూలై 9(మనం న్యూస్)**:మధిర ఫోటో గ్రాఫర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ అంగడాల పార్వతి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి యడవల్లి శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో రామిశెట్టి జగన్, కంచెపోగుకోటి,స్టార్ మీరా, నల్లపు రాజు, పగిడిపల్లి ప్రభాకర్, కొత్తపల్లి విజయ్, మూడ్ రాంబాబు, సుంకర వేణు, నల్లపు జైపాల్, తదిదరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ పంపిణీ

**ఏన్కూరు, జూలై 9(మనం న్యూస్):** మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండా గ్రామంలోని క్రీడాకారులకు నావ సేవాసమితి ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్ ను మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరేష్ జాదవ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. యువత అన్ని రంగాల్లో రాణిస్తూనే



ఆహ్లాదం కోసం క్రీడలను అలవాటు చేసుకోవాలని, యువతను ప్రోత్సహించేందుకు నావ సేవా సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు బానోతు కళ్యాణ్, సంతోష్, సురేష్, రమేష్, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన

**వైరా, జులై 09(మనం న్యూస్) :** సైబర్ క్రైమ్ పై వైరా ఎస్సై మేడ ప్రసాద్ యువతకు అవగాహన కల్పించారు. యువత తొందరపాటుతనంతో లోన్లు తీసుకొని జీవితాలు ఆగం చేసుకోవద్దని సూచించారు. డిజిటల్ యాప్స్ ఆన్లైన్ గేమ్స్ లైవ్ వీడియో కాల్స్ కి మోసపోవద్దన్నారు. ఇలాంటివి ఏమి జరిగినా కానీ పోలీసులు ఆశ్రయించాలన్నారు. మత్తు పదార్థాలకి అలవాటు పడి గంజాయి మద్యం సేవించి వాహనాలు నడపరాదు,బానిసలుగా మారవద్దని సూచించారు.

# పోడు గోస తీర్చిన సీఎం

**– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్**



**ఏన్కూరు, జూలై 9(మనం న్యూస్):** గిరిజన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ, పోడు గోస తీర్చిన సీఎం కేసీఆర్ కు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుబంధు డబ్బులు వారి వారి ఖాతాల్లో వేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ కు, ఎమ్మెల్యే రాములు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన అధ్యక్షురాలుగా గుర్రం ప్రమీల

**మధిర,జూలై9(మనం న్యూస్):** మధిర బంజారా కాలనీ శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన అధ్యక్షురాలిగా గుర్రం ప్రమీలను ఆదివారం జరిగిన దేవాలయ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ



కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గొండేల ముత్తయ్య, గౌరవ అధ్యక్షులు రంగా వెంకటేశ్వర్లు, గంగవరపు వీరారెడ్డి, కళ్యాణ మండపం అధ్యక్షులు కళ్యాణపు పుల్లారావు, కటకం నరసింహారావు, నాగిరెడ్డి, బోడెపుడి వీరభద్రరావు పాల్గొన్నారు.

# నేడు ముస్లిం మైనారిటీ రుణాలకు లబ్దిదారుల ఎంపిక



**మధిర,జూలై 9(మనం న్యూస్):** మధిర మునిసిపాలిటీ పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన ముస్లిం మైనారిటీ స్వయం ఉపాధి పథకం క్రింద ఋణాల కోసం ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఉదయం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయం నందు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్న కమిషనర్ అంబటి రమాదేవి తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ మున్సిపల్ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు.

## గాయత్రి అమ్మవారికి భక్తుల బోనాలు



**దమ్మపేట, జూలై 9(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలో శ్రీ గాయత్రీ మాత అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. దమ్మపేట పురవీధుల్లో మేళ తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి బోనాలను నెత్తిన పెట్టుకుని గాయత్రి మాత ఆలయానికి చేరుకున్నారు. తదనంతరం ఆలయ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తి జి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అమ్మవారి పాదాలకు జలాభిషేకం నిర్వహించి తీసుకొని వచ్చిన బోనాలను సమర్పించి గాయత్రి మంత్ర జపాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రేమ్ సుస్థిర మూర్తి జి మాట్లాడుతూ బోనాల సమర్పించిన భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గురువును పూజించడం గురువు మాట వినడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు వెలివేరుస్తాయని ఆయన తెలియజేశారు. తదనంతరం ఆలయంలో తయారుచేసిన ప్రత్యేక ప్రసాదాన్ని భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచూరు వేణు మాడ వైకుంఠ రావు అత్తులూరి పాపారావు నడిపల్లి వెంకటేశ్వరరావు గాయత్రి మాత భక్తులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ గూటికి కాంగ్రెస్ సర్పంచ్



**దమ్మపేట, జూలై 9(మనం న్యూస్) :** మండలంలోని మల్కారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సర్పంచ్ రూప్ సింగ్ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు ఆహ్వానంతో ఆదివారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. రుప్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి నచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పంచాయతీల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలోనే జరిగిందన్నారు. రూప్ సింగ్ చేరికతో మల్కారం, చుట్టుపక్కల గ్రామాలలో బిఆర్ఎస్ కి బలమైన క్యాడర్ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో పాటు జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున, గుత్తా రాజ,దొడ్డ రాజేశ్వరావు,కోయాల అచ్యుతరావు, ,కొనుసోతు రము , తిరువీధుల జేమ్స్ ,జలగం వాసు, అంకత ఉమా మహేశ్వరరావు,మాజీ ఎంపీపీ అల్లం వెంకమ్మ, బుద్ధ కోటేశ్వరరావు,రావూరి వీరయ్య, కాసాని మురళి ,అనవరపు పుల్లారావు,దనరజ్,రాయల పుల్లారావు,వనపర్తి పుల్లారావు,గుత్తా పురుషోత్తం పాల్గొన్నారు.

## జానంపేటలో వనభోజనాలు



**పినపాక, జులై 09(మనం న్యూస్ ):** మండల పరిధిలోని జానంపేట గ్రామంలో వనభోజనాల కార్యక్రమం సందడిగా నిర్వహించారు. వనభోజనాలకు చుట్టుపక్కల కాలనీలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు,స్థానిక కుటుంబాలు తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పంటలు మంచిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వనదేవతలకు పూజలు చేశారు. వనభోజనాలు స్నేహాన్ని, సమైక్యతను పెంపొందిస్తాయని పెద్దలు తెలియజేశారు. పరస్పరం ఆహార పదార్థాలు పంచుకు తినడంవల్ల భిన్న రుచులు అనుభూతికి రావడమే కాకుండా నచ్చినవాటిని నేర్చుకోడానికి అవకాశం లభిస్తుందన్నారు. జీవితంలో ఎదురయ్యే చిరాకులు, పరాకులకు దూరంగా అందరూ కలిసి వేడుక చేసుకోవడం వల్ల వత్తిళ్ళు, వేదనలు తీరతాయన్నారు. వనభోజనాలలో పెద్దల కంటే పిల్లలు కేరింతల కొడుతూ ఆనందించారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి



**ఆళ్లపల్లి జూలై 9 (మనం న్యూస్) :** కొత్తగూడెం లోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ యువతీ మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రాఘవాపురం పంచాయతీ సీతనగరం గ్రామానికి చెందిన ఈసం సమ్మయ్య- ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె ఈసం కౌసల్య గత ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతూ కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున రెండు 30 నిమిషాలకు పరిస్థితి విషమించడంతో మృతి చెందిందని తెలిపారు, మృతురాలు గత ఐదు సంవత్సరాలుగా ఆళ్లపల్లి గ్రామంలోని ఓ ఆర్ఎంపి వైద్యుని వద్ద పనిచేస్తున్నారని, మృతురాలికి ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు ఉన్నారని తెలిపారు.

## ముమ్మరంగా మిషన్ భగీరథ లీకేజీలకు మరమ్మతులు



**కల్లూరు, జూలై 09(మనం న్యూస్):** మండల పరిధిలోని కొత్త నారాయణపురం గ్రామపంచాయతీ ప్రధాన రహదారి వెంబడి గూడూరు నుండి కల్లూరు ,పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు నీరునందించే ప్రధాన లైన్ 600 సీసీ పైపు లీకేజీ అవ్వడంతో ప్రజలకు నీటి సమస్య తలెత్తుతుంది. ప్రజా అవసరాలను వారి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ఎల్ టి ఆర్గనైజర్ మేనేజర్ టి లక్ష్మణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దగ్గరుండి గత 2 రోజుల నుండి మరమ్మతులు చేయించడం జరుగుతుంది. ప్రధాన పైపులైన్ కావడంతో , ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా సకాలంలో నీరు అందించేందుకు గత రెండు రోజుల నుండి మిషన్ భగీరథ సిబ్బంది సహకారంతో రాత్రి పగలు మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సూపర్వైజర్ అఖిల్, పెనుబల్లి సూపర్వైజర్ అనిల్, సిబ్బంది ఉబ్బన రఘు, రవి ,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## కార్పొరేట్లకు మేలు కోసమే ఉమ్మడి పౌర స్మృతి...

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, జూలై 9(మనం న్యూస్) :** కార్పొరేట్లకు మేలు కోసమే ఉమ్మడి పౌర స్మృతిని బిజెపి తీసుకొస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టిఎన్జిఓ పంక్షన్ హాల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తితో కొనసాగుతోంది అని, ఎన్నో మతాలు, సంస్కృతులు, కులాలు, తెగలు, జాతులు, ఆచారాలు, సంప్రదాయాలు, బాషలు, భిన్నమైన విధానాలతో వందల సంవత్సరాల నుంచి ప్రజలు హాయిగా బతుకుతుంటే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం మతాలు మధ్య చిచ్చు పెట్టడానికి ఉమ్మడి పౌర స్మృతి పేరుతో ఎన్నికల సమయంలో మత రాజకీయాలు చేస్తుంది అని తీవ్రంగా దుయ్యబట్టారు. వివాహాల సంప్రదాయాలు, విడాకుల సంప్రదాయాలు వేరుగా ఉన్నాయని, వివిధ మతాల్లో పునర్వివాహాలు వేరు వేరుగా ఉన్నాయని, వారసత్వ విధానాలు వేరు అని, ఆహారపు అలవాట్లు వేరు అని ఇలా దేశ సంస్కృతి వుంటే వీటిన్నింటిని క్రోడీకరించి ఎలా ఏకరూపంలో ఉమ్మడి పౌర స్మృతి చట్టం ఎలా తెస్తారు అని ప్రశ్నించారు. పర్సనల్ లాలు ముస్లింలకే లేవు, అన్ని మతాలకూ ఉన్నాయి అని తెలిపారు. ఏవైనా వివక్షతలుంటే పరిశీలించి ఆ చట్టాలను సవరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు గౌస్ ఇతర రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు లక్ష రూపాయలు రుణాలుఇవ్వాలి



**తిరుమలాయపాలెం, జూలై 9 (మనం న్యూస్) :** గీత కార్మికులకు సేఫ్టీ మూకులు ద్విచక్ర వాహనాలు బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల రుణాలు గీత వృత్తిదారుల కుటుంబాలకు ఇవ్వాలని గీతకర్మ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బోడపల్లి సతీష్ గౌడ్ కొత్తపల్లి వెంకన్న డిమాండ్ చేశారు. గీత కార్మికుల అభివృద్ధి కొరకు సంవత్సరానికి 1000 కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గీత వృత్తిపై ఆధారపడి సుమారు ఆరు లక్షల కుటుంబాలు జీవన సాగిస్తూ కుటుంబ పోషణ కొరకు ప్రమాదకరమైన వృత్తి అయినప్పటికీ ఈ వృత్తి నీ నిర్వహిస్తూ సంవత్సరానికి దాదాపు 100 మంది గీతా కార్మికులు ప్రమాదాన్ని గురి అవుతున్నారని, అందులో నుంచి సుమారు 250 మంది చనిపోతున్నారని తెలిపారు. మిగతా గీత కార్మికులకు కాళ్లు చేతులు విరిగిపోవడం జరుగుతుందని, గీతా కార్మికులు ప్రమాదాలు గురికాకుండా ఉండడానికి వారికి వెంటనే సేఫ్టీ మోకులు, ద్విచక్ర వాహనాలను అందించాలని కోరారు. ప్రమాదానికి గురి అయిన గీత కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్రేషన్ ఇవ్వాలని గీత కార్మికునికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ రూపొందించాలని కోరారు. గీతా కార్మికుల కొత్త పెన్షన్ ఇవ్వాలని బీసీలకు ఇచ్చిన లక్ష ఆర్థిక సాయం గీత కార్మికుల కుటుంబాలకు వర్తింపచేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతి గీత కార్మికులు సభ్యత కార్డులను ఇవ్వాలని 560 జీవ ప్రకారం తాటి ఈత వన పెంపకానికి ప్రతి సొసైటీకి పది ఎకరాలు ఇవ్వాలని ప్రతి గీత కార్మికుటువానికి ఇన్సూరెన్స్ ఖర్చులు ప్రభుత్వ భరించాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో నీరా కేఫ్ ఏర్పాటు చేయాలని గీత వృత్తిని పరిశ్రమ గుర్తించి గీత వృత్తి అధిక ఆధునికరణ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి



**తిరుమలయపాలెం, జూలై 9 ( మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం పిండిపోలు గ్రామంలో ఆదివారం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఎరువులు విత్తనాలు రైతులకు సబ్సిడీ ద్వారా అందించాలని రైతులు బ్యాంకు రుణాలను పాతవి తక్షణమే మాఫీ చేయాలని రైతులు కొత్త రుణాలను బ్యాంకుల ద్వారా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఅతివృష్టి అనావృష్టి వలన రైతాంగం నష్టపోతూన్నారని పెట్టిన విత్తనాలు మొలకెత్తకుండా పొట్టి పోవటం జరుగుతుందని అనుకోని రీతిలో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని వర్షాలు లేకపోవడం వలన రైతులు పెట్టిన విత్తనాలు మొలక రాకా తీవ్ర ఆందోళనలో రైతాంగం మొత్తం ఉందని తక్షణమే ప్రభుత్వం పరిశీలన చేసి సంబంధిత అధికారులతో సర్వే చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, వీరస్వామి, నాగయ్య,మల్సూరు, షబ్బీర్, శ్రీకాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఇల్లందు మండలంలో కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి పాదయాత్ర



**ఇల్లందు, జూలై 09 (మనం న్యూస్):** ఇల్లందు కాంగ్రెస్ నాయకులు బానోత్ విజయలక్ష్మి. కిషన్ నాయక్.లు శనివారం కాంగ్రెస్ పార్టీ గెలుపును కాంక్షిస్తూ నియోజకవర్గ పరిధిలో తనదైన శైలిలో తన వర్గీయులను వెంటబెట్టుకొని నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు గార్ల మండలాలలో పర్యటించారు. శనివారం ఇల్లందు మండలం లో పోలారం. శీత్ల తండా. బాలు తండా. తో పాటు గార్ల మండలంలోని(1) నరసింహుల గూడెం(2) దుబ్బ గూడెం(3). ఎస్సీ కాలనీ(4) ముల్కనూర్.గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తాను వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడద్దని అని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని అభయ హస్తాన్ని గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. విజయలక్ష్మి ఆమెతో పాటు భర్త ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ డిసిసి సెక్రటరీ బానోతు కిషన్ నాయక్, గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు. రవి నాయక్ ఇస్లావత్ కుమార్ సతీష్. బాదావత్ రాందాస్. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు మద్దతు తెలిపారు.

## మహబూబాద్ పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం..



**కరకగూడెం, జులై 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం కలవల నాగారం గ్రామానికి చెందిన వీసం సత్యనారాయణ మహబూబాద్ పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నర్సంపేట నియోజకవర్గం పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచందర్ అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. పేదలకు అండగా నిలిచే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రతి ఒక్కరు పార్టీకి అండగా ఉండాలని సైనికుల పనిచేసి నియోజకవర్గంలో అధికారంలోకి వచ్చే విధంగా ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కొట్టం నారాయణ దొర చందా మధు కరకగూడెం మండల అధ్యక్షుడు సిరి శెట్టి కమలాకర్ పాయం లక్ష్మీనారాయణ పరమేష్ ఇల్లందుల నరసింహారావు రాజా తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**భద్రాచలం, జూలై 9( మనం న్యూస్):** మూడు కార్లలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. భద్రాచలం బ్రిడ్జి పాయింట్ చెక్పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా 8 లక్షల విలువైన 55 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఒడిస్సా మల్కనగిరి నుండి హైదరాబాద్ కు మూడు కార్ల లో గంజాయిని తరలిస్తున్న గంజాయితో పాటు 3 కార్లు సీజ్ చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.

## పాదయాత్రతో కనువిప్పు కలగాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**భద్రాచలం ,జూలై 9 (మనం న్యూస్):** రెండు రోజులపాటు సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న పాదయాత్రతోనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని పోలవరం ముంపు నుండి భద్రాచలం పట్టణాన్ని రక్షించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ముంపు కాలనీలలో సిపిఎం పట్టణ కమిటీ చేపట్టిన రెండవరోజు పాదయాత్రను పార్టీ జిల్లా కార్యదర్శి కనకయ్య ప్రారంభించారు. భద్రాచలం పట్టణానికి పోలవరం ముంపు ప్రమాదం ఉందని 2007 సంవత్సరంలోనే సిపిఎం పార్టీ హెచ్చరించిందని, ఆనాడే ఉమ్మడి నియోజకవర్గంలోని ఇప్పూరు నుండి పోలవరం వరకు 650 కి: మీటర్లు పాదయాత్ర చేసిన చరిత్ర సిపిఎం కు ఉందన్నారు. నిత్యం రామ జపం చేస్తున్న బిజెపి దక్షిణాయోధ్య రాముడు మునుగుతుంటే పట్టించుకోదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం పట్ల వివక్షత చూపుతోందని అన్నారు. తక్షణమే కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్లు మంజూరు చేయాలని గోదావరి కరకట్ట ఎత్తు పెంచి పొడిగించే దానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ,కార్య దర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, ఎం రేణుక, బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి,లు పాల్గొన్నారు..

## గిరిజనేతరులకు ఏజెన్సీ లో హక్కులు కల్పించాలి

### జనగం కోటేశ్వరరావు. పులిగండ్ల మాధవరావు. బంధం నాగయ్య



**ఇల్లందు, జూలై 09 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని కళాసి బస్తి రాందేవ్ బాబా కళాక్షేత్రంలో. శనివారం డి సి సి బి డైరెక్టర్ జనగాం కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, బంధం నాగయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనేతరుల. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏజెన్సీలో గిరిజనేతరులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాధవరావు నాగయ్యలు మాట్లాడుతూ తరతరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటు నివసిస్తున్న గిరిజనేతరులకు ఏజెన్సీలో హక్కులు కల్పించాలన్నారు. 170 యాక్టు తో పాటు ఏజెన్సీ ప్రాంతాలలో గత కొన్ని తరాలుగా జీవిస్తున్న గిరిజనేతరులకు వ్యవసాయ భూములకైన గృహ నిర్మాణాలకు ఎటువంటి అర్హత లేక తరాలుగా ఇబ్బందుల పాలవుతున్న గిరిజనేతరులకు,ఆర్థిక వనరుల పైన, ఇతర వనరులపై హక్కులు కల్పించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ హక్కుల చట్టంలో మూడు తరాలుగా నివసించే వాళ్ళకి మాత్రమే పొడుపట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారని దీనివలన గిరిజనేతరులకు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో భూమి హక్కును కోల్పోతున్నారని 1/70 చట్టానికి లోబడి గిరిజనేతరుల ఆధారాలను గుర్తించి పోడు భూములకు హక్కు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా గిరిజన చట్టాలకు భంగం కలగకుండా గిరిజనేతరులు ఎదుర్కొనే సమస్యలను పాలక ప్రభుత్వాలు పరిష్కరించాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో మోట్ల కృష్ణ, నరేష్, బంధం నాగయ్య, ధనుంజయ్ సదా చెన్నూరి శ్రీను బుర్ర రాఘవులు రాయల ఉపేందర్ బండారి నాగేశ్వరరావు హరి ప్రసాద్ యాదవ్, కోడి శ్రీరాములు బండారి సత్యం, ఎం,రమేష్ సాగర్ బండారి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో ఆషాడ మాస బోనాలు

### ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలి



**ఇల్లందు, జూలై 09 (మనం న్యూస్):** ఇల్లందు చెరువు కట్ట ప్రాంగణంలోని కాళీమాత ఆలయంలో ఆదివారం రెండో వార్డ్ లో అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్ధలతో ఆలయంలో పూజా కార్యక్రమాలు ఉదయం ఐదు గంటల నుండి ప్రారంభించారు. ఇల్లందు పట్టణ గ్రామీణ పరిసర ప్రాంత ప్రజలంతా ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు అమ్మవారికి సమర్పించుకున్నారు. విచిత్ర వేషధారణలు బ్యాండ్ మేళాల సందడిలో అత్యంత భక్తి శ్రద్ధలతో వందల మంది మహిళా మణులు బోనాలు ఎత్తుకొని రెండు కిలోమీటర్ల దూరం నుండి కాళీమాత ఆలయానికి వచ్చి బోనాలు సమర్పించుకున్నారు. అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహణకు ఆలయ భక్త బృందం ఒకరోజు ముందు నుండి భక్తి శ్రద్ధలతో ఏర్పాట్లను నిర్వహించారు. బోనాలు తీసుకొని వచ్చే వారితో పాటు కుటుంబ సభ్యులు కూడా వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి వెళ్లేవారికి బయట ప్రత్యేకంగా అమ్మవారి ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఇల్లందు నియోజక వర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పవిత్రంగా నిర్వహించే ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు శాసనసభ్యురాలు భానోత్ హరి ప్రియ నాయక్ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పురస్కరించుకుని ఇల్లందు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ , అమ్మవారి కరుణ కటాక్షాలు ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ, ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరి ప్రియ నాయక్ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ ప్రకటించారని పేర్కొన్నారు..2014 నుండి బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ, బోనాలను ఘనంగా నిర్వహించుకోవాలి అనే ఉద్దేశం తోనే దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మన సంప్రదాయాలకు కేసీఆర్ సముచిత గౌరవం కల్పించారన్నారు.... ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మహిళా మణులతో పాటు చెరువు కట్ట రెండో వార్డు ప్రజానీకం మూడో వార్డ ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ ఛైర్మన్ పెండకట్ల యాకయ్య దొర పుట్టినరోజు వేడుకలు



**ఇల్లందు, జూలై 09 (మనం న్యూస్):** ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీలో శుక్రవారం ఉర్దూ మదర్సాలో నీ విద్యార్థినుల మధ్య పెండేకట్ల యాకయ్య దొర తన పుట్టినరోజును నిర్వహించుకున్నారు విద్యార్థిని విద్యార్థులు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఇల్లందు పట్టణంలో జే.ఏ.సీ చైర్మన్ పెండకట్ల యాకయ్య దొర ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కే జానీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోశం వెంకటేశ్వర్లు, బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరు గణేష్, ఐ.ఎన్.టి.యు.సి.నాయకులు వెంకట్ నారాయణ,మాట్లాడుతూ సమ్మక్క– సారలమ్మ వారసత్వం కొమరం భీం పోరాట తత్వాన్ని పుణికిపుచ్చుకున్న అడవి తల్లి ముద్దుబిడ్డ ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు అయిన సీతక్క కరోనా కష్టకాలంలో ఎనలేని సేవ చేశారన్నారు, ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి నాటి నుండి నేటి వరకు ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్నారన్నారు,అక్క అంటే నేనున్నాను అనే భరోసా ఇచ్చే వ్యక్తిగా మన మధ్య ఉండటం మన అందరి అదృష్టంగా భావించాలన్నారు, ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈసం బాలకృష్ణ, పొడుగురాంబాబు, కొండూరి రాజు, చీమల నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,సీతక్క అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

# నిరుపేదలందరికీ ఇంటి స్థలం, గృహ లక్ష్మి వర్తింపజేయాలి

## ఏజెన్సీలో యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారం : సిపిఎం



**మణుగూరు, జూలై 9 (మనం న్యూస్) :** నిరుపేదలందరికీ ఇంటి స్థలం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం శ్రామిక భవనంలో ములకల ఉత్తం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన నిరుపేదలందరికీ 120 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి యోజన పథకం కింద పది లక్షలు, డబల్ బెడ్ రూమ్ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు మొత్తం 15 లక్షల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తామని చెప్పాయన్నారు ప్రజలు సొంతంగా నిర్మించుకునే ఇండ్లకు 3 లక్షలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు ప్రభుత్వం నిర్మాణానికి ప్రజలు నిర్మించుకునే దానికి వ్యత్యాసం ఏమిటని ప్రశ్నించారు గృహలక్ష్మి పథకంలో ఇంటి స్థలం లేని పేదల గురించి ఎందుకు ఆలోచించడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గృహలక్ష్మి పథకంలో ఇల్లు నిర్మించుకునే వారందరికీ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో రియల్ ఎస్టేట్ పేరుతో భూ అక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో భూ అక్రమ దారులు రెచ్చిపోతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో జరుగుతున్న భూ అక్రమాలను నివారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మణుగూరు మున్సిపాలిటీ రద్దుచేసి గ్రామపంచాయతీలుగా విభజించి పేదలందరికీ వందరోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజె రమేష్, మండల కార్యదర్శి కొడిశాల రాములు ,సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు ,కార్యదర్శివర్గ సభ్యులు ఉప్పతల నరసింహారావు, సత్రపల్లి సాంబశివరావు, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, బొల్లం రాజు ,పల్లపు నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.

# మాటలతో, హామీలతో కరకట్ట ఎత్తు పెరగదు

## సీపీఎం పాదయాత్ర కు మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి




**భద్రాచలం, జూలై 9 (మనం న్యూస్) :** నాడు వరదలు వచ్చినప్పుడు వచ్చిన ముంఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, గవర్నరు, మంత్రులు అనేక మాటలు చెప్పి నేటికీ ఆచరణలో ఏ ఒక్క పని చేయకపోవడం అన్యాయమని యం. ఎల్. సి. నర్సిరెడ్డి అన్నారు. భద్రాచలం పట్టణం లో ముంపు కాలనీలలో పాదయాత్ర కార్యక్రమం కు మద్దతు తెలియజేశారు. ఈ సంధర్బంగా మాట్లాడుతూ మాటలతో కరకట్ట ఎత్తు పెరగదు, స్లూఈజ్ బాగుపడవు. నిధులు మంజూరు చేసి కరకట్ట నిర్మాణం చేపట్టాలి. పోలవరం ముంపు ప్రమాదం వుంది అని ప్రభుత్వ పెద్దలు, అధికారులూ చెపుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# మానవత్వం చాటుకున్న బట్టా విజయ్ గాంధీ



**కరకగూడెం, జులై 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం- కలవల నగరం గ్రామంలో బదావత్ కృష్ణ (45) గుండె పోటు కారణంగా మరణించిన విషయం తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ గాంధీ నేతృత్వంలో బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్. సీనియర్ నాయకులు చందా వెంకట రత్తమ్మ. సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచ్ బొర్రా శ్రీను. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయాద్ ఉమర్. ముర్రం రాంబాబు. గుండె సాయి కిరణ్ బట్టా విజయ్ గాంధీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభినవ కొమరం భీమ్ రేగా కాంతారావు..

## సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాయం నరసింహారావు. పోడు పట్టాల పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన సర్పంచులు



**కరకగూడెం, జులై 9 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులు ఎంతో ఆశగా ఆత్రుతగా ఎదురుచూసిన ఘడియలు వచ్చి ఆదివాసులకు పోడు భూముల పట్టాలు రావడానికి నిరంతరం కృషి చేసి పట్టాలు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివాసి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలంలో ఉన్న 16 పంచాయతీల సర్పంచులు సర్పంచ్ల సంఘం పాయం నరసింహారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములకు కట్టాలి ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన అన్నారు. గిరిజనులకు కోడు పట్టాలు రావడానికి రేగ కాంతారావు కృషి ఆదివాసి గిరిజనులు ఎప్పటికీ మర్చిపోరని రేగాకు జీవితాంతం రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, బత్తిన నరసింహారావు, ఇరప్ప విజయ్ కుమార్, జవ్వాజి రాదా, తాటి సరోజిని, రామనాథం, నరసింహారావు, వసంతరావు సావిత్రి,, నాగమణి, సాంబ,, భాగ్యలక్ష్మి, విశ్వనాథం తదితరుల సర్పంచులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ సముదాయాన్ని ప్రారంభించిన విజయ్ గాంధీ



**బూర్గంపహాడ్, జులై 9 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉప్పసాక గ్రావుంపంచాంయితిలోని స్థానిక నివాసులు-యువకులు పాదేం సుధాకర్ (ప్రేమ్) నూతనంగా నిర్మించు కోబడిన నీటిసరఫరాకు సంబంధించిన వాటర్ ప్లాంట్ సముదాయాన్ని స్థానిక పెద్దలతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు-గ్రామపెద్దలు వర్స లక్ష్మయ్య-జారే లక్ష్మయ్య-బొల్లి రామకృష్ణ-పుసం పాపారావు, భూక్య.నాగేశ్వర్లు,భూక్య.ప్రసాద్,ధరావత్ పులిసింగ్, కోర్సా వెంకట్, ముర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# కాలం వెంకన్న కుటుంబానికి అండగా ఉంటాం



**ఆళ్ళపల్లి జులై 9 (మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన కాళ్ల వెంకన్న (39) ఇటీవల కాలంలో ప్రమాద వశాత్తు మృతి చెందగా వెంకన్న దశదిన కర్మలకుగాను అతని కుటుంబ సభ్యులకు మండల రాజకీయ నాయకులు, తోటి మిత్రులు, గ్రామస్తులు సహాయం అందించారు. ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి రూ.10000, బీఆర్ఎస్ పార్టీ సహాయ కార్యదర్శి వార్డు సభ్యులు ఎండీ ఖయ్యూం రూ.7500, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సయ్యద్ ఖాలీద్ రూ.7500, రామాంజిగూడెం సర్పంచ్ పూనెం నిర్మల రూ.3000, కీసరి కిరణ్ రూ.2000, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కండె వెంకన్న రూ.1000, మద్దెల వెంకటేశ్వర్లు రూ.1000, బొమ్మెర బాబురావు రూ.1000,తులం శ్రీనివాస్ రూ.500, మహమ్మద్ ఫయీమ్ నవతెలంగాణ రిపోర్టర్ రూ.4000 వితరణ చేసి కర్మల కార్యక్రమం పాల్గొన్నారు. ఈ దశదినకర్మల లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస్ 50కేజీల బియ్యం వితరణ చేయగా, వెంకన్న సమాధి ఖర్చులు రూ.11500లు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఆళ్ళపల్లి 7వ వార్డ్ మెంబర్ కరకపల్లి సతీష్ పెట్టడం జరిగింది. సుమారు రూ.50000 లతో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**మణుగూరు, జూలై 9 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ని ఇటీవల నూతనంగా ఎన్నికైన మణుగూరు కాలరీస్ కోల్ లారీ లోడింగ్ అన్ లోడింగ్ , లెవలింగ్ వర్కర్స్ యూనియన్ కార్మికులు మర్యాద పూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి రేగా కాంతరావు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్మికులకు యూనిఫామ్ లను పంపిణీ చేయడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ని శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇది కార్మికుల ప్రభుత్వమని కార్మికుల సీఎం కేసీఆర్ అన్నారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సింగరేణి ఓబి కాంట్రాక్ట్ కార్మికులు, కోల్ ట్రాన్స్పోర్ట్ గుమస్తా నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.